క్లుప్తంగా

దివ్యాంగుల క్రీడా ప్రతిభకు పట్టం



గణేష్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ బెన్నూరాజు, ఉపాధ్యాయులు

శ్రీరంగరాజపురం: అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన తెలుగు కుర్రోడిని మండలంలోని అతడు చదువుకున్నా 49 కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బెన్నూరాజు మాట్లాడుతూ పుట్టుకతో దివ్యాంగుడైన గణేష్ ఆత్మవిశ్వాసంతో తన ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలోకి వెళ్లి నేపాల్ క్రికెట్ టీంతో భారత దేశం తరపున ఆడి దేశం గెలుపు కోసం కీలక పాత్ర వహించి గెలిపించడం ఆనందంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ విజయబాబు, ఉపాధ్యాయులు శాంతి, రెడ్డప్పనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, షణ్ముగం, ధనుంజయ, శిండి, రమేష్, గాయత్రి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

డీపీటీఓపై చర్యలు తీసుకోండి



పుత్తూరు ఆర్టీసీ డిపో వద్ద ఎన్‌ఎంయూ నాయకుల నిరసన

పుత్తూరు: విశాఖపట్నం డిపో డీపీటీఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్టీసీ డిపో ఆవరణలో ఎన్‌ఎంయూ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ మాట్లాడుతూ 1/19 జీఓను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం డీపీటీఓ నిరంకుశ వైఖరి కారణంగా సంస్థకు నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. డీపీటీఓపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూ పుత్తూరు డిపో అధ్యక్ష కార్యదర్శులు సుందరం, శివకుమార్, నాయకులు రాయులు, రమేష్, దొరబాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నగరి : పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తప్పక హాజరు కావాలన్నారు.


సత్కారం.. స్వాగతం



కమిషనర్లను సత్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది

నగరి : ఉత్తమ సేవలందించి, బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డిని కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. అలాగే కొత్త కమిషనర్‌గా వచ్చిన దివాకర్‌రెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. నగరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి కడప మున్సిపాలిటీకి వెళ్లగా రాయదుర్గం మున్సిపాలిటీ కమిషనర్ టి.దివాకర్‌రెడ్డి నగరికి విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది బదిలీపై వెళ్లిన కమిషనర్ వెంకట్రామిరెడ్డి పనితీరును ప్రశంసిస్తూ ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. అలాగే నూతన కమిషనర్ శాలువ కప్పి, సత్కరించి, స్వాగతం పలికారు.

కుల వివక్ష చూపితే కఠిన చర్యలు



సదస్సులో మాట్లాడుతున్న సీఐడీ డీఎస్పీ రసూల్

పుత్తూరు: కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని తిరుపతి సీఐడీ డీఎస్పీ రసూల్ స్పష్టం చేశారు. మంగళవారం వడమాలపేట మండలం ఎస్వీపురం నందపు దళితవాడలో అంటరానితనం నేరం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చిన కుల వివక్ష చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఇప్పటికీ కొన్ని చోట్ల ఆలయాల వద్ద, తాగునీటి కొళాయిల వద్ద కుల వివక్ష చూపుతున్నారని, దీనిని పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సమస్య ఎక్కడైనా ఎదురైతే, పోలీసులకు తెలియజేయాలని, వివక్షకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. నేరం రుజువైతే రెండు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీఐడీ ఎస్‌ఐ రాజ్‌కుమార్, వడమాలపేట ఎస్‌ఐ రామాంజనేయులు, అబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జయంత్‌బాబు, నాయకులు లోకనాథం, గణేష్ కుమార్, డేవిడ్, మునిబాబు, మస్తాన్, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో మహిళల జీవితాల్లో వెలుగులు

- ఆసరా మెగా చెక్కుల పంపిణీలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం: అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నిండాలనే ఆకాంక్షతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, పొదుపు మహిళలు తీసుకున్న రుణాల నగదును నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి మాటను నిలబెట్టుకున్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి తెలిపారు. మంగళవారం పాలసముద్రం ఉన్నత పాఠశాల ఆవరణంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి వెలిగించి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. డ్వాక్రా, రైతు పంట రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి గతంలో గద్దెనెక్కిన చంద్రబాబు తరువాత వారిని మోసం చేసిన సంగతి మర్చిపోలేమన్నారు. అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి 14 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అక్కచెల్లెమ్మలు ఆశీర్వదించాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటికే వలంటీరు వచ్చి మూడు వేల రూపాయలను పింఛన్ అందజేస్తున్నారన్నారు. మండలంలో 432 గ్రూపులకు 3926 సభ్యులకు నాలుగు విడతలో రూ.14 కోట్ల 3 లక్షలు డ్వాక్రా సంఘ సభ్యురాలు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. అనంతరం మండలానికి నాలుగో విడత మంజూరైన రూ 3 కోట్ల 51 లక్షల వైఎస్సార్ ఆసరా చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ విద్యావతి, ఐకేపీ ఏపీఎం ఫరీద్ మస్తాన్, డిప్యూటీ తహసీల్దార్ మద్దుబాబు, పెనుమూరు మాజీ మార్కెట్ చైర్మన్ చిన్నబ్బరెడ్డి, వెదురుకుప్పం మండల కన్వీనర్ పద్మనాభరెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతు భరోసా చైర్మన్ పోలయ్య, వైస్ ఎంపీపీ పుష్ప, ఎంపీటీసీ గోవిందరాజు, కుప్పమ్మ, లిఖిక, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, మహేష్, అనురేఖ మదివాన్, శోభత్యాగరాజ్, జీవిత, నరసింహరాజు, అయ్యప్ప, ఆనంద్, ప్రకాష్, భాస్కర్, వరదరాజు, పుత్తూరు కేశవరెడ్డి, జేఏసీ కన్వీనర్ వేణు, రవిరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, షణ్ముగరెడ్డి, ధనుంజయరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాదేవి, సుబ్రమణ్యరెడ్డి, చంద్రకుమార్, పయణి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘ సభ్యులకు ఆసరా మెగా చెక్ అందజేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు



కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

సీఎం చేసిన మేలు మరువలేం



నేను మీనాక్షి గ్రూపులో సభ్యురాలిగా ఉన్నాను, ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగు విడతల్లో రూ.46 వేలు జమ అయింది. ఈ నగదుతోపాటు మరికొంత నగదుతో ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెన్, పాడిపశువు కొనుగోలు చేశాను. వచ్చే ఆదాయంతో జీవనం చేస్తున్నాను. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.
– పి.పుష్ప, శ్రీకావేరిరాజుపురం, డ్వాక్రా సభ్యురాలు

మాట నిలబెట్టుకున్న సీఎం



పొదుపు మహిళల రుణాలు మొత్తం మాఫీ చేస్తానంటే నమ్మ బుద్ధి కాలేదు. కానీ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో మా పొదుపు గ్రూపు రుణానికి సంబంధించిన నగదు పూర్తిగా చెల్లించారు. మండలంలో రూ.14 కోట్ల 3లక్షలు నగదు రుణమాఫీ డబ్బులు మా బ్యాంకు ఖాతాల్లో పడ్డాయి. మహిళలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని జీవితాంతం మరువలేం.
– వి.శోభ, ఎస్‌కేఆర్ పురం, సంఘమిత్ర

మహిళలకు అండగా నిలిచారు



మా సంఘానికి ఆసరా పథకం ద్వారా నాలుగు విడతల్లో రుణమాఫీ కింద 3.50 లక్షలను ప్రభుత్వం జమ చేసింది. ఈ సహాయానికి తోడు సున్నా వడ్డీ పథకం అమలు చేస్తుండడంతో మాపై రుణభారం తగ్గింది. ఆసరా, చేయూత, జగనన్న తోడు తదితర పథకాల ద్వారా మహిళలకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటివద్దనే అందుతున్నాయి.
– పి.రమాదేవి, వనదుర్గాపురం

మండల అభివృద్ధికి సహకరించాలి



మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ లత అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి పని చేయాలని సూచించారు. సీసీ రోడ్ల నిర్మాణం కూడా 98 శాతం పూర్తి అయినట్లు ఎంపీపీ పేర్కొన్నా రు. మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సామవేశానికి హాజరు కానీ అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ మోహన్‌మురళీ మాట్లాడుతూ కొంత మంది సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధిపై చొరవ చూపకుండా నిధులు వారి ఖాతాల్లో మురుగుతున్నాయని, నిధులను ఖర్చు చేయాలని సూచించారు. గాజంకిలో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉందని సమావేశం దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఎంఈఓ విజయ కుమార్ నాడు–నేడు పథకం ద్వారా త్వరలో ఆధునీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. కొల్లాగుంట రైతు భరోసా కేంద్రంలో కూడా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులురెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనుంజయవర్మ, వైస్ ఎంపీపీ మణెమ్మ, కో–ఆప్షన్ సభ్యుడ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ–2 మనోజ్‌కుమార్, సీడీపీఓ పద్మసునంద, డాక్టర్ గోపినాథ్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పుత్తూరు



మాట్లాడుతున్న చైర్మన్ హరి

పుత్తూరు: పట్టణం ప్రగతి పథంలో పరుగులు పెడుతోందని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ సమావేశ మందిరంలో చైర్మన్ హరి అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. చైర్మన్ హరి మాట్లాడుతూ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు పట్టణాన్నే కాకుండా నగరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. పుత్తూరు సమ్మర్ స్టోరేజ్ (ఎస్ఎస్) ట్యాంకు కట్ట 2021మే నెలలో కుంగి పోయిందని, మంత్రి చొరవతో రూ.50 లక్షలు వెచ్చించి, యుద్ధ ప్రాదిపదికన మరమ్మతులు చేశామన్నారు. కట్ట కుంగి పోవడానికి నాసిరకంగా నిర్మించడమే కారణమని అందరికీ తెలుసునన్నారు. ట్యాంకు శాశ్వత మరమ్మతుల కోసం మంత్రి రోజా పట్టుపట్టి ప్రభుత్వం నుంచి రూ.9 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ మేరకు టెండర్లు కూడా పూర్తి అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. గత మూడేళ్ల పుత్తూరు అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రతిపక్ష నేత అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుత ఏడాదిలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 2024–25 ఏడాదికి ప్రారంభ నిల్వ రూ.30.53 లక్షలతో కలిపి సాధారణ, మూలధన జమలు, ఆదాయంతో మొత్తం రూ.46.67 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఇందులో సాధారణ, మూలధన ఖర్చులు రూ. 46.28 కోట్లు పోగా ముగింపు నిల్వ రూ.38.81 లక్షలుగా ఉంటుందన్నారు. పుత్తూరులో శాశ్వత అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.1.97 లక్షలతో నిర్మించిన మున్సిపల్ నూతన భవనాన్ని వచ్చే ఫిబ్రవరిలో మంత్రి రోజా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.1.10 కోట్లతో నిర్మించిన విద్యుత్ శ్మశాన వాటిక, రూ.1.60 కోట్లతో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను సైతం త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. 2024–25 వార్షిక బడ్జెట్‌లో రోడ్లకు రూ.26.65 లక్షలు, పార్కులకు రూ.14.03 లక్షలు, లైటింగ్ విస్తరణ, నిర్వహణకు రూ.9.97 లక్షలు, బావులు, బోర్ల తవ్వకానికి, నిర్వహణకు రూ.28.01 లక్షలు, డ్రైయిన్లు, కల్వర్టులకు రూ.18.21 లక్షలు, భవనాలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.35.29 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. జనరల్ ఫండ్స్ నుంచి మురికి వాడల అభివృద్ధికి 40 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అందులో షెడ్యూలు కులాల వారికి రూ.22.44 లక్షలు, షెడ్యూలు తెగల వారికి రూ.7.03 లక్షలు, స్త్రీ, శిశు సంక్షేమం కోసం రూ.6.60 లక్షలు, దివ్యాంగులకు రూ.3.96 శాతం, మురికి వాడలకు రూ.56.12 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు డి.శంకర్, డి.జయప్రకాష్, కమిషనర్ కెఎల్ ఎన్‌రెడ్డి, డీఈఈ టి.చంద్రశేఖర్‌రెడ్డి, టీపీఓ మూర్తి, ఏఈలు హేమశేఖర్‌రెడ్డి, కార్తికేయన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వన్మతికి సెల్వమణి పరామర్శ



వన్మతిని పరామర్శిస్తున్న ఆర్కే సెల్వమణి

నగరి : గుండ్రాజుకుప్పం దళితవాడకు చెందిన వన్మతిని మంత్రి ఆర్కే రోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వాస్పత్రిలో ప్రసవించిన సమయంలో వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా తాను అనారోగ్యం పాలయ్యాయని వన్మతి ఇటీవల ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి రోజా ఆ వైద్యురాలి విధి నిర్వహణపై విచారణ జరపాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెల్వమణి ఆమెను పరామర్శించారు. బాధపడవద్దని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కృతజ్ఞతలు



మంత్రి ఆర్కే రోజాను సన్మానిస్తున్న జిల్లా జనరల్ సెక్రటరీ సుదర్శన్, సర్పంచ్

నగరి : ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పుత్తూరు రూరల్ మండలం వేపగుంట గ్రామానికి చెందిన సుదర్శన్ మంగళవారం మంత్రి ఆర్కే రోజాను ఆమె నివాసంలో కలిసి, శాలువ కప్పి, సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, అందుకు కృషి చేసిన మంత్రి ఆర్కే రోజాకు ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు, బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ గిరిజాప్రసాద్, అఖిల్, పుత్తూరు మండల సోషియల్ మీడియా కన్వీనర్ మోహన్‌గాంధీ ఉన్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో అదనపు ఆదాయం

పెనుమూరు(కార్వేటినగరం): పుట్టగొడుగుల పెంపకంతో అదనపు ఆదాయం పొందడమే కాకుండా ప్రజలకు సమతుల పోషకాలు అందుతాయని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పి.అరుణశ్రీ, ఎం.గురివిరెడ్డి అన్నారు. మంగళవారం సామిరెడ్డిపల్లెలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక సహాయంగా పుట్టగొడుగుల పెంపకం అనువైనదని చెప్పారు. ఆసక్తి కలిగిన రైతులు వ్యవసాయంతో పాటు పుట్టగొడుగుల పెంపకాన్ని చేపడితే మంచి లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కల్యాణ్‌బాబు, ఎంపీటీసీ సభ్యురాలు జమున, గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి, రైతులు పాల్గొన్నారు.



పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇస్తున్న ఎస్వీయూ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు

పాడి పశువులను పెంచుదాం..లాభాలు సాధిద్దాం



అవగాహన కల్పిస్తున్న పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రూపాసుందరి

శ్రీరంగరాజపురం: పాడి పశువులను పెంచుదాం.. లాభాలను సాధిద్దామని పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రూపాసుందరి అన్నారు.ఈ సందర్భంగా పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని శెట్టివానత్తం రైతుభరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి, పశు విజ్ఞాన బడి కార్యక్రమం ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పాడి పశువులు, గొర్రెల పెంపకంపై అవగాహన కల్పించారు. జంతువులకు వ్యాధులు సోకకుండా తప్పని సరిగా వ్యాధినిరోధక టీకాలను వేయించాలన్నారు. రైతులకు పశువైద్యాధికారి, వెటర్నరీ అసిస్టెంట్ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీవిద్య, హరి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండ



రూ.10 వేలు అందజేస్తున్న బాలాజీ

కార్వేటినగరం: బాధిత కుటుంబాలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. మంగళవారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిధిలోని చింతతోపు ఎస్టీకాలనీకి చెందిన టి.లోకేష్ కొన్నాళ్లుగాఅనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సమాచారం అందుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామానికి వెళ్లి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.లక్ష ప్రభుత్వం అందిస్తుందని, తక్షణ సహాయం కింద మృతుని భార్య మణెమ్మకు రూ.10 వేలు అందించామన్నారు. జిల్లా కార్యదర్శి గోపి, ఎంపీటీసీ సభ్యుడు ధన్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి పీఎస్ మణి, దొరబాబు, సచివాలయ సిబ్బంది జనార్దన్, వలంటీరు రవి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల విధుల్లో పీజీటీలకు అవకాశం ప్లీజ్!

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో పనిచేస్తున్న పీజీటీలకు ఇంటర్ పబ్లిక్ పరీక్షల విధులకు అవకాశం కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జయప్రకాష్‌నాయుడు మంగళవారం ఇంటర్ డీవీఈఓ సయ్యద్ మౌలాకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులు బోధిస్తున్న టీచర్లకు ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హతలున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో డిపార్ట్‌మెంట్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారని, త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో అర్హత ఉన్న పీజీటీలకు అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్స్, మూల్యాంకనంలో అసిస్టెంట్ ఎగ్జామినర్స్‌గా అవకాశం కల్పించాలని కోరారు.

పోలీసుల దాడులు : సారా విక్రేతలు పరారీ

–సంఘటన స్థలంలో 50 లీటర్ల సారా స్వాధీనం

గుడిపాల: 50లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. ఆయన కథనం ..మండలంలోని రాసనపల్లె దళితవాడ సమీపంలో సారా అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బందితో దాడులు చేశారు. సారా విక్రయిస్తున్న రాసనపల్లె దళితవాడకు చెందిన ఇందిర(47), అజిత్ (23), విజయ్(25) పోలీసులను గమనించి పారిపోయారు. సంఘటన స్థలంలో 200 సారా ప్యాకెట్లు, 30లీటర్ల సారా ట్యూబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి గాలిస్తున్నారు. ఈ దాడుల్లో పోలీసులు రామారావు, బాలసుబ్రమణ్యం, కార్తీక్, ఎబినైజర్ తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లె వద్ద కర్ణాటక మద్యం..

చిత్తూరు అర్బన్: చిత్తూరులోని గాజులపల్లె వద్ద మంగళవారం తాలూకా పోలీసులు కర్ణాటకమద్యం స్వాధీనం చేసుకున్నట్టుఎస్‌ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. గంగసారంకు చెందిన సత్య (45) కర్ణాటక మద్యం తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నుంచి 102 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.



సారా స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఇంటర్ పరీక్షల విధుల్లో పీజీటీలకు అవకాశం ప్లీజ్!

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో పనిచేస్తున్న పీజీటీలకు ఇంటర్ పబ్లిక్ పరీక్షల విధులకు అవకాశం కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జయప్రకాష్‌నాయుడు మంగళవారం ఇంటర్ డీవీఈఓ సయ్యద్ మౌలాకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులు బోధిస్తున్న టీచర్లకు ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హతలున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో డిపార్ట్‌మెంట్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారని, త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో అర్హత ఉన్న పీజీటీలకు అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్స్, మూల్యాంకనంలో అసిస్టెంట్ ఎగ్జామినర్స్‌గా అవకాశం కల్పించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు రెడ్డి రమేష్‌బాబు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

విద్యా సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

- డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్: విద్యార్థుల సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఈఓ విజయేంద్రరావు ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తేనెబండ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, ఆ తర్వాత తరగతుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, సకాలంలో సిలబస్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని, టీచర్లు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 మోహన్ పాల్గొన్నారు.

కుష్టు నిర్మూలనకు సమష్టి కృషి

- జిల్లా క్షయ నివారణ అధికారి వెంకటప్రసాద్



చిత్తూరు రూరల్: కుష్టు వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేదామని జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని చిత్తూరు నగరం కాజూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం కుష్టు నిర్మూలన దినంపై అవగాహన, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కుష్టుపై ప్రజలకు అవగాహన కల్పించి, దాని నివారణకు అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలన్నారు. వ్యాధి అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు.